క్లుప్తంగా

ప్రజాసేవే లక్ష్యం



విద్యుత్ దీపం స్విచ్ఆన్ చేస్తున్న రమణారెడ్డి

మంచాల: పదవి ఉన్నా.. లేక పోయినా ప్రజా సేవే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామం వెంకటరమణ కాలనీలో ఆయన సొంత డబ్బులతో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు వేయించారు. విద్యుత్ సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నీటి సరఫరా సరిగా లేదని తెలిపారు. గతంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జంగయ్యగౌడ్, బీరప్ప, జంగయ్య, దాసు, శ్రీశైలం, నర్సింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మండ్లి' జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న రాములు

ఆమనగల్లు: చెంచు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పార్టీ నేతల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాములు.. కేక్ కట్‌చేశారు. అనంతరం సేవాలాల్ గుట్ట వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, పార్టీ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జల మహేశ్, స్థానిక నాయకులు మానయ్య, మల్లయ్య, మల్లేశ్, రాఘవేందర్, శ్రీకాంత్, శ్రీశైలం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అలుగుకు మరమ్మతులు



అలుగుపై జేసీబీతో మట్టిని పోయిస్తున్న మాజీ సర్పంచ్

తలకొండపల్లి: భారీ వర్షాలకు చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల పరిధి దేవుని పడకల్‌లోని మహ్మద్‌ఖాన్ చెరువు పూర్తిస్థాయిలో నిండి.. మత్తడి పోస్తోంది. దీంతో అలుగు దెబ్బతిని చెరువులోని నీరు వృథాగా బయటకు పోతుండటాన్ని గుర్తించిన కొందరు రైతులు విషయాన్ని మాజీ సర్పంచ్ శ్రీశైలం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన జేసీబీ, డోజర్‌తో అలుగుపై మొరం పోయించి.. నీటి వృథాను అరికట్టించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంబటి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రావిచేడ్‌లో మద్దెలమ్మకు బోనాలు



నెత్తిన బోనంతో మహిళలు

కడ్తాల్: మండల పరిధి రావిచేడ్ గ్రామంలో మద్దెలమ్మకు ఆదివారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో బోనాలు చేశారు. నెత్తిన బోనంతో మహిళలు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా మద్దెలమ్మ ఆలయానికి చేరుకున్నారు. చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాడి పంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని మొక్కుకున్నారు. ఇందులో సంఘం నాయకులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి సత్కారం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను పలువురు నాయకులు సత్కరించారు. ఇందులో పార్టీ మహేశ్వరం నియోజకవర్గ నాయకుడు భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగారెడ్డి, గణేశ్ నేత, బండి మధుసూదన్ రావు, నల్లెంకి ధనరాజ్ గౌడ్, తలాటి రమేశ్ నేత, జగన్ ఉన్నారు.



ఇబ్రహీంపట్నం: శ్రీరాంనగర్ కాలనీలో జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు



మంచాల: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో..



యాచారం: మొండిగౌరెల్లిలో..



కడ్తాల్: మైసిగండిలో పూజల్లో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా

వివిధ రూపాల్లో కొలువుదీరిన శివపుత్రుడు

గణేశ్ నవరాత్రులు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వివిధ రూపాల్లో పార్వతీపరమేశ్వరుల పుత్రుడు వాడవాడలా కొలువుదీరాడు. ఈ సందర్భంగా భక్తజనం లంబోదరుడికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన ఆదివారం స్థానికులతో పాటు.. ప్రజాప్రతినిధులు, నాయకులు మండపాల్లో గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా దయుంచయ్యా దేవా అంటూ వేడుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: శివశక్తి యూత్ ఆధ్వర్యంలో..



ఆమనగల్లు: పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో..



తుర్కయంజాల్: హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో..



కడ్తాల్‌లో.. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా తదితరులు



ఇబ్రహీంపట్నం: ఎంబీఆర్‌నగర్‌లో..



తుర్కయంజాల్ కూడలిలో డ్రీమ్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



యాచారం: నల్లవెల్లిలో.. గ్రామస్తులు



తలకొండపల్లి: చుక్కాపూర్‌లో..



మాడ్గుల:కోల్కులపల్లిలో..

లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం

కడ్తాల్: లయన్స్‌క్లబ్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్ జిల్లా కో–ఆర్డినేటర్ చెన్నకిషన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వీల్స్ ఆన్ మీల్స్ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో 450 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గంప మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఉచితంగా ఆహారం అందించడం చాలా గొప్ప విషయమని క్లబ్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, సభ్యులు మహేశ్, రాజేందర్‌యాదవ్, పీఆర్‌ఓ పాషా తదితరులు ఉన్నారు.

ఆర్థిక సంఘం సమీక్షకు 'గూడూరు'కు ఆహ్వానం



మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి

కడ్తాల్: పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో సోమవారం తెలంగాణ ప్రజాభవన్‌లో నిర్వహించనున్న సమావేశానికి ఆహ్వానం అందినట్లు మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. జరగనున్న సమీక్షలో గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల పనితీరు, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు, స్థానిక సంస్థలు సొంత ఆదాయ వనరుల సమీకరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కేటాయించబడుతున్న నిధులు, వాటి వినియోగంపై 16వ ఆర్థిక సంఘం సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో 14,15వ ఆర్థిక సంఘం ద్వారా అందిన నిధులు, వాటి వినియోగంపై చర్చించనున్నట్లు గూడూరు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలకు కేటాయించే నిధులు, వాటి వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కమిషన్‌కు నివేదించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఇబ్రహీంపట్నం రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ రాందాస్‌పల్లి, మంగళ్‌పల్లిలో బాధితులకు పార్టీ శ్రేణులు అందజేశారు. చింతపల్లిగూడకు చెందిన జోగు దానమ్మకు రూ.60 వేలు, మంగళ్‌పల్లి నారని నర్సమ్మకు రూ.8,500 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాడల రాజు, చెరుకూరి బిక్షపతి, జోగు శేఖర్, రవి, సంజీవ, శివ, అర్జున్, మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు యాదగిరి, చిలుక రాములు, రమేష్ ముదిరాజ్, శంకర్, ఎండీ ఉమ్మర్ ఉన్నారు.



చింతపల్లిగూడలో చెక్కు అందజేస్తున్న నాయకులు

నియామకం

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధి లక్ష్మారెడ్డి పాలెం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా రామ్మోహన్‌రావు, అధ్యక్షుడిగా గోవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మజీద్ బాబా, ఉపాధ్యక్షులుగా శివ, నాగరాజు, రాజ్ కుమార్, కార్యదర్శిగా వినోదరాజు, సంయుక్త కార్యదర్శిగా సంపత్ గౌడ్, కోశాధికారిగా రవీందర్, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య, శ్రీనాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి, జాలచంద్రశేఖర్, శ్రీనివాసరావును నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.



నూతన కార్యవర్గం

ముంపు నుంచి విముక్తి కల్పించాం

- ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్: ఏటా ముంపుతో ఇబ్బంది పడుతున్న కాలనీలను ఎస్ఎన్‌డీపీ పథకంతో సుమారు 80కి పైగా కాలనీలకు ముంపు నుంచి విముక్తి కల్పించామని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధి అల్మాస్‌గూడలో ముంపు బారిన పడుతున్న కాలనీలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్న పాటి వర్షాలకు కాలనీలు వరదల్లో చిక్కుకుని ధన, ప్రాణ నష్టం సంభవించేవని గుర్తుచేశారు. ఈ విషయాన్ని గ్రహించి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి ఎస్ఎన్‌డీపీ పథకం ద్వారా నాలాల నిర్మాణం చేపట్టామని చెప్పారు. రూ.14 కోట్లతో బాలాజీనగర్, ఎస్‌జేఆర్ కాలనీ, రామిడి మల్లారెడ్డినగర్, బోయపల్లి ఎన్‌క్లేవ్, మధురాపురి ఫేస్–1, 2, సీవైఆర్ కాలనీ, షిరిడీ నగర్, రామిడి హిల్స్, సౌభాగ్యనగర్ వంటి కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. త్వరలో రూ.9 కోట్లతో కోమటి కుంట చెరువునుంచి పెద్ద చెరువు వరకూ ఎస్ఎన్‌డీపీ పనులు మొదలు పెట్టనున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో చేసిన ఈ పనుల వల్ల ముంపు సమస్య తీరిందన్నారు. రెండు మూడు విడతల్లో కూడా ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేసేలా ఇప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న, కవిత రెడ్డి, దీపిక, లలిత, మాధురి పాల్గొన్నారు.



ఎస్ఎన్‌డీపీ నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

కోతకు గురైన మర్రిపల్లి రహదారి

- నిలిచిన వాహనాల రాకపోకలు
- తప్పిదం మీదంటే మీదేనంటూ అధికార, ప్రతిపక్ష నాయకుల ప్రకటనలు

కడ్తాల్: మండల పరిధి మర్రిపల్లి రహదారి ప్రస్తుత వర్షాలకు పూర్తిగా కోతకు గురయింది. దీంతో అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు వేరువేరుగా ఆదివారం రోడ్డును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రోడ్డుకు ఈ గతి పట్టిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది నెలలు అయినా.. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన పనులు పూర్తిచేయకపోవడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నించారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే..: కాంగ్రెస్

బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే మర్రిపల్లి రహదారికి ఈ గతి పట్టిందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ ఆరోపించారు. భారీ వర్షాలకు ఎక్వాయిపల్లి–మర్రిపల్లి రహదారి పూర్తిగా కోతకు గురై.. వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. ఈ నేపథ్యంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి, రోడ్డుపై మట్టిని అటు, ఇటు పోసి, షోల్డర్ వర్క్ పూర్తి చేసి, మిగతా పనులు పూర్తి చేయకుండా వదిలేశారని విమర్శించారు. దీంతో శనివారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. అనంతరం స్థానికులతో కలిసి మర్రిపల్లి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో నారాయణగౌడ్, మల్లేశ్‌గౌడ్, రాజు, గౌతమ్, నర్సింహ, జంగయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.



మర్రిపల్లి రోడ్డును పరిశీలిస్తున్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ తదితరులు

పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్: బీఆర్ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా.. గత ప్రభుత్వం ప్రారంభించిన మర్రిపల్లి రహదారి పనులను పూర్తి చేయకపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా ఆరోపించారు. ప్రస్తుత వర్షాలకు దెబ్బతిన్న మర్రిపల్లి రహదారిని వారివురు ఆదివారం పరిశీలించారు. అనంతరం దశరత్ మాట్లాడుతూ.. ఎక్వాయిపల్లి నుంచి మర్రిపల్లి వరకు బీటీరోడ్డు నిర్మాణానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పనులు నిలిచిపోయాయని వెల్లడించారు. అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్.. ఆ పనులను పూర్తి చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని వెంటనే రోడ్డు పనులు పూర్తిచేయాలని పీఆర్ఏఈతో పాటు సంబంధిత రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడి చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వీరయ్య, జంగయ్య, భాస్కర్, నర్సింహ, మల్లేశ్, కొమురయ్య, కృష్ణయ్య, బిక్షపతి, శివ తదితరులు ఉన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గుప్తా

నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరం

పహాడీషరీఫ్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిమజ్జన ఏర్పాట్లను జల్‌పల్లి పెద్ద చెరువు కట్టపై మున్సిపాలిటీ, పోలీస్ అధికారులు ముమ్మరం చేశారు. నవరాత్రుల్లో 3,5,7,9,11 రోజుల్లో గణపతులను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో మూడో రోజైన సోమవారం నుంచే ప్రారంభం కానుండడంతో ఏర్పాట్లను విస్తృతం చేశారు. కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి ఆధ్వర్యంలో కట్టపై 16 టన్నుల సామర్థ్యం కలిగిన రెండు భారీ క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ సీఐ పి.గురువారెడ్డి, ఎస్ఐ డి.శ్రీను పర్యవేక్షణలో కట్టపై మైసమ్మ ఆలయం వద్ద పికెటింగ్ ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు సీసీ కెమెరాలను బిగించారు. కట్టపై పూర్తిగా జాలీ ఉండగా.. రెండు ప్రదేశాల్లో రెండు క్రేన్‌లతో కార్యక్రమం నిర్వహించేందుకు వీలుగా జాలీలను తొలగించారు.

బహుజన యోధుడు పాపన్నగౌడ్

కడ్తాల్: బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే మల్లేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కందికంటి సుధాకర్‌గౌడ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని, పాపన్న ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆదివారం మండల కేంద్రం అన్మాస్‌పల్లి కూడలిలో సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్‌గౌడ్, యాదయ్యగౌడ్, జగన్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, శివగౌడ్, రాజుగౌడ్ కుంభం మల్లేశ్‌గౌడ్, వసంత కృష్ణ, జగదీశ్, నర్సింహగౌడ్ తదితరులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు